# THE COASTAL REGULATION ZONE (CRZ) NOTIFICATION 2011

## A primer for coastal fishing communities (Draft)

in Telugu



June 2011

# కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సి.ఆర్.జెడ్)
# నోటిఫికేషన్ 2011
# కోస్తా మత్స్యకారులకు ఒక ప్రధాన దీపిక

**పరిచయము :**

కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సి.ఆర్.జెడ్) నోటిఫికేషన్ 2011 (భారత ప్రభుత్వము 2011)ను 6 జనవరి 2011 తేదీన పర్యావరణము, అడవుల (ఎం.ఒ.ఇ.ఎఫ్) సహాయమంత్రి శ్రీ జయరామ్ రమేష్ విడుదల చేసినారు. కోస్టల్ రెగ్యులేషన్ జోన్ 1991 నోటిఫికేషన్‌పై జరిపిన అనేక సంవత్సరముల సంప్రదింపులకు ముగింపు పలుకుతూ మత్స్యకారులు, పర్యావరణ గ్రూపుల ఆశయాలమేరకు ఈ 2011 నోటిషికేషన్ ఇవ్వబడింది.

మత్స్యకార సంస్థలకు సంబంధించిన విషయాలు, కోస్తాపర్యావరణం రక్షించుటలో వారిపాత్ర గూర్చి మత్స్యకారులు, వారిని బలపరచు వారికి 2011 నోటిఫికేషన్‌పై అవగాహన కల్పించుటకు ఈ పత్రం చేయబడింది.

నోటిఫికేషన్ సందర్భము, మత్స్యకారులకు ఉపయోగపడు లేదా ఉపయోగపడని నిబంధనలను, నిర్ణయాలు తీసుకొనుటలో మోనటరింగ్, అమలుపరచుటలోను మత్స్యకారులు ఎటువంటి పాత్ర వహించాలనే దానిపై ఈ దీపిక మొదటిభాగములో ఇవ్వబడుతోంది.

2011 నోటిఫికేషన్‌పై సమగ్రసమాచారము ముఖ్యమైన నిబంధనలను సూక్ష్మశైలిలో ఈ దీపిక 2వ భాగములో (ఇంకనూ ఫైనలైజ్ కావలసినది) తెలుపబడింది.

## పార్టు 1

## కోస్టల్ రెగ్యులేషన్ జోన్ 2011 అనగా ఏమిటి ?

పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 క్రింద భారత ప్రభుత్వం విడుదల చేసిన కోస్టల్ రెగ్యులేషన్ జోన్ , నోటిఫికేషన్ 2011 ద్వారా దేశంలోని సముద్రతీర ప్రాంతాలు, 12 మైళ్ళ వరకు గల టెరిటోరియల్ వాటర్స్ మరియు ఆటు, పోటుల ప్రభావిత జలప్రాంతాలు కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌గా ప్రకటించి, ఈ జోన్‌లో పరిశ్రమలు, కార్యక్రమముల విధానములపై ఆంక్షలు విధింపబడ్డాయి. సి.ఆర్.జడ్ నోటిఫికేషన్ 2011, సి.ఆర్.జెడ్ 1991 నోటిఫికేషన్‌ను పునరుద్ధరించింది. ప్రముఖంగా 1991 నోటిఫికేషన్‌ను నిర్వీర్యపరుస్తూ 2011 నోటిఫికేషన్ వరకు ఇచ్చిన 25 సవరణలను, 2011 నోటిఫికేషన్ కోడిఫై చేస్తుంది. అంటే సి.ఆర్.జడ్ 2011 భారతదేశపు కోస్తా రక్షణ పెంచుటలో ఒక అడుగు వెనకు వేసినట్లు.

నోటిఫికేషన్‌లో తెలుపబడిన ముఖ్యాంశాలు :-

- కోస్తా తీరాలలో నివసించు మత్స్యకారులు, స్థానికుల జీవనోపాధుల రక్షణను కాపాడుట
- తీరప్రాంతాలు వాని వైవిధ్య పర్యావరణము మరియు సముద్రప్రాంతాన్ని సంరక్షించి, కాపాడుట
- కోస్తా ప్రాంతాలలో ప్రకృతి వైపరీత్యాలను, గ్లోబల్ వార్మింగ్ వల్ల నీటి పెరుగుదలను దృష్టిలో వుంచుకుంటూ శాస్త్రీయంగా, శాశ్వత పద్ధతిలో అభివృద్ధిని సాధించుట.

**2011 నోటిఫికేషన్ సి.ఆర్.జడ్‌ను నాలుగు జోన్‌లుగా విభజించింది :** సి.ఆర్.జడ్ 1 (పర్యావరణ రీత్యా సున్నిత ప్రాంతాలు), సి.ఆర్.జడ్ 2 (కల్పింపబడ్డ ప్రాంతాలు), సి.ఆర్.జడ్ 3 (ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు), సి.ఆర్.జడ్ 4 (టెరిటోరియల్ వాటర్స్‌తో ఆటు, పోటుల ప్రభావిత జలాలతో అన్నిజలప్రాంతాలు).

**2. సి.ఆర్.జడ్ నోటిఫికేషన్ 2011, సి.ఆర్.జడ్ నోటిఫికేషన్ 1991ల మధ్య ముఖ్యమైన కొన్ని తేడాలు ఏవి?**

**- టెరిటోరియల్ వాటర్‌లను చేర్చుట:** టెరిటోరియల్ వాటర్స్ 12 నాటికల్ మైళ్ళవరకు గల సముద్ర అడుగు భాగ ప్రాంతము, ఉప్పునీటి కాలువలు, నదులు, ఎచ్యురీలవంటి, ఆటు, పోటు ప్రభావిత జలాలు, వాని ప్రభావిత నేలలు మున్నగు మొత్తం 2011 నోటిఫికేషన్ క్రిందకు చేర్చబడింది.

**- ద్వీపములకు ప్రత్యేక నోటిఫికేషన్ :** అండమాను, నికోబారు, లక్షద్వీప్ ప్రాంతాలు, ఈదీపాల చుట్టూఉండు టెరిటోరియల్ హద్దువరకువున్న సముద్రాలు, 2011 నోటిఫికేషన్ పరిధిలోకి చేర్చబడలేదు. ఈ ప్రాంతాలకు అన్వయించుటకు ఒక ప్రత్యేక ఐ ల్యాండ్ ప్రొటక్షన్ జోన్‌కు నోటిఫికేషన్ ఇవ్వబడింది.

**- హజార్డులైన్ (విపత్తు - హద్దు) :** తీరప్రాంత జనుల జీవనం, జీవనోపాధులు, ఆస్థుల పరిరక్షణ ఉద్దేశ్యముతో ఆటు, పోటులను, సముద్రకెరటాలు, సముద్రస్థాయి పెరుగుదల, షోర్‌లైన్‌లో మార్పులు మున్నగునవి పరిగణలో ఉంచుకుంటూ హజార్డులైన్ పరిచయము చేయబడినది. సి.జడ్.ఎమ్.పి.పై హజార్డ్లైన్ ప్రస్ఫుటంగా నిర్ణయించవలెను. సముద్రపు ఒడ్డు అయితే హజార్డులైన్ భూభాగంనుండి 500 మీటర్లకు మధ్యవున్న భూవిస్తీర్ణం నోటిఫికేషన్ ప్రకారం సి.ఆర్.జడ్‌కు చేర్చబడింది. అలాగే ఆటు, పోటుల ప్రభావిత జలాల విషయములో హజార్డులైన్ 100 మీటర్ల మధ్యగల ప్రాంతము, కొన్ని ప్రాంతాలలో సి.ఆర్.జడ్ ప్రాంతము కోస్టల్ జోన్‌లో 500 మీటర్లకు మించి, ఆటు, పోటు ప్రభావిత జలాలలో 100 మీటర్లకు మించి సి.ఆర్.జడ్‌లో చేర్చబడింది.

**- ప్రత్యేక పరిగణనకు కావల్సినప్రాంతాలు :** భారత కోస్తా అంతటికి 1991 నోటిఫికేషన్ ప్రకారం ఒకే విధమైన నియంత్రణలు ఉన్నవి పర్యావరణ, సామాజిక విషయాలను పరిగణిస్తూ గ్రేటర్ ముంబాయి, కేరళ, గోవాలకు 2011 నోటిఫికేషన్‌లో ప్రత్యేక నియంత్రణలు ఇవ్వబడ్డాయి. పశ్చిమ బెంగాల్ లోని సుందర బన్సు, పర్యావరణ (పరిరక్షణ) చట్టం (ఇ.పి.ఎ), 1986లో గుర్తించిన, ఇతర పర్యావరణ సంబంధ, సున్నిత ప్రాంతాలకు వర్తించేలా క్రిటికల్, వలనరబుల్ కోస్టల్ ఏరియా (సి.వి.సి.ఎ) (ప్రమాదాలకు అవకాశమున్న క్లిష్టతరమైన తీరప్రాంతాలు) అనే కొత్త కేటగిరి సృష్టింపబడింది.

**- ఎస్.ఇ.జడ్ లకు ఆస్కారంలేదు :** 2011 నోటిఫికేషన్ ద్వారా సి.ఆర్.జడ్ ప్రాంతాలలో ప్రత్యేక ఆర్థిక మండలులు (ఎస్.ఇ.జడ్) ఏర్పాటు వీలుకాదు.

**- అనుమతులకు విధానము :** 1991 నోటిఫికేషన్‌లో సి.ఆర్.జడ్ అనుమతులు పొందుటకు ఎట్టి స్పష్టమైన విధానములు లేవు, కాల పరిమితులు నిర్ణయించలేదు. పైగా అనుమతిపొందుటకు ధరఖాస్తు నమూనా ఇచ్చివుండలేదు. అనుమతి పొందుటకు కాలపరిమితితో రూపురేఖలు 2011 నోటిఫికేషన్‌లో ఇవ్వబడ్డాయి.

**- మోనటరింగ్ - అమలు విధానము :** 2011 నోటిఫికేషన్‌లో అతిక్రమణలను అదుపుచేయు విధానములు బలపరచబడ్డాయి. పైగా అనుమతులు పొందిన తరువాత చేయు మోనటరింగ్ విధానాలు స్పష్టంగా తెలియపరచబడుతున్నవి. పారదర్శకత, ప్రజాసంబంధాలు పెంపుచేస్తూ కొన్ని చర్యలను 2011 నోటిఫికేషన్లో చేర్చబడ్డాయి.

**- కోత ప్రభావిత ప్రాంతాలు :** మానవ ప్రమేయముల వలన కోస్తా ప్రాంతము కోతకు గురవుట వలన, కోస్తా ప్రాంతాన్ని శాస్త్రీయ అధ్యయనాల ద్వారా ఎక్కువ కోత ప్రాంతము, మధ్యతరహా కోత ప్రాంతము, తక్కువ తరహా కోతప్రాంతము లేదా స్థిరమైన ప్రాంతముగా నిర్ణయించాలని 2011 నోటిఫికేషన్ తెలుపుతోంది. ఎక్కువ కోత ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను అదుపు చేయాలి.

**- ప్రత్యేక కార్యక్రమాలకు నో డవలప్‌మెంట్ జోన్ (ఎన్.డి.జడ్) లో సడలింపులు :** కొన్ని ప్రత్యేక పరిస్థితులలో కోస్తా ప్రాంత ప్రజలు ముఖ్యంగా మత్స్యకారులకు నివాసాల నిర్మాణ, పునర్ నిర్మాణాలకు ఎన్.డి.జడ్‌లో 100 నుండి 200 మీటర్ల మధ్య అవకాశాలు కల్పింపబడ్డాయి.

**3) 2011 నోటిఫికేషన్‌లో మార్పుచెందవలసిన కొన్ని ముఖ్యమైన సమస్యాత్మక అంశములు ఏవి ?**

**- సముద్రపు ఒడ్డు సౌకర్యం అవసరములేని కార్యక్రమాలకు కోస్తాలో అనుమతి ఇవ్వబడింది:** సముద్రపు ఒడ్డుకు ప్రత్యక్ష్యముగా సంబంధములేని, ఒడ్డు సదుపాయాలు అవసరములేని కార్యక్రమములకు అంటే ముంబాయిలోని గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రమం, ఆటమిక్ పవర్ ప్లాంట్స్ మున్నగువాని కొరకు 2011 నోటిఫికేషన్‌ప్రకారం అనుమతులు ఇవ్వడం జరుగుతోంది.

**- స్థంబాలమీద మార్గములు అంగీకరింపబడ్డాయి:** స్థంబాలమీద మార్గాలు ఎటువంటి వివరణ లేకుండా నిర్మించుటకు సి.ఆర్.జడ్‌లో అవకాశంవుంది. అటువంటి అర్ధంలేని నిబంధనలవల్ల దుర్వినియోగం చేయుటకు వీలువుండి, పర్యావరణ సున్నిత కోస్తా ప్రాంతాలలో ఎక్స్‌ప్రెస్‌వేస్, ఫ్లైఓవర్స్ మున్నగు భారీప్రాజక్టులు చేపట్టుటకు అవకాశంవుంది. ఇట్టి కార్యక్రమములు చెన్నై, ముంబాయిలలో చూడగలం.

జాతీయ, రాష్ట్రస్థాయి కోస్టల్ జోన్ మేనేజ్‌మెంటు అధారిటీస్‌లో మత్స్యకారులకు అవకాశం కల్పిస్తూ ఎటువంటి నిబంధనలు లేవు. మత్స్యకార సంస్థలు వీనిలో వారి ప్రమేయం కొరకు గట్టిగా కోరుతున్నారు. కోస్తాకు అతిపెద్ద భాగస్వాములు, అందలి వనరులకు సహజ కాపలాదారులు అయిన మత్స్యకారులకు ఈ అవకాశము లేకపోవడంవల్ల కోస్తా పరిరక్షణలో వారిని తప్పించినట్టు కనపడుచున్నవి.

ఈ నోటిఫికేషన్ మోనిటరింగు, బలపరచుటకు సహాయపడే జిల్లా మెజిస్ట్రేటు వారి ఛైర్మన్ షిప్‌లో జిల్లా స్థాయి కమిటీలలో స్థానిక ప్రజలకు, ముఖ్యంగా మత్స్యకారులకు ఈ నోటిఫికేషన్ ద్వారా అవకాశం కల్పించబడింది.

ఎన్.డి.జడ్‌లో నిర్మాణాలు, పునర్ నిర్మాణాలను అంగీకరించే నిబంధన సమస్యాత్మకమైనది. కొన్ని పరిస్థితులలో సి.ఆర్.జడ్-iii లోని ఎన్.డి.జడ్‌లో కోస్తా సాంప్రదాయ ప్రజలకు, ముఖ్యంగా మత్స్యకారులకు గృహాల నిర్మాణ, పునర్ నిర్మాణానికి కల్పింపబడిన అవకాశము సమస్యాత్మకమౌతుంది. సాంప్రదాయ ప్రజలకు వర్తించే ఈ నిబంధనలు దుర్వినియోగమయ్యే అవకాశం నోటిఫికేషన్ కల్పిస్తోంది. దీనివల్ల నిర్మాణాల సాంద్రత పెరగగలదు, సి.ఆర్.జడ్ iii ప్రాంతాలలో ఎన్.డి.జడ్‌లోని కోస్తా వనరులపై ఒత్తిడి పెరగగలదు.

మత్స్యకారులు వారి వృత్తిరీత్యా కోస్తా వెంబడే వుండాలి కనుక వారిని దృష్టిలో వుంచుకుని మత్స్యకార గ్రామాల విస్తరణకు వేరే చోటు లేనిచోట ప్రత్యేక పరిస్థితులలో అవకాశం వుండాలని మత్స్యకార సంస్థలు కోరుతున్నాయి.

**- క్రిటికల్ వలనరబుల్ కోస్టల్ ఏరియా :** సి.వి.సి.ఎ. ప్రతిపాదన వలన స్థానిక ప్రజల పాత్ర పరిమితమై, పైనుండి క్రిందిపాలన విధానము పునరావృతమయ్యే ప్రమాదంవుంది. వీనికి బదులుగా కమ్యూనిటీ మేనేజ్డ్, కోస్టల్ రిజర్వు (సి.ఎమ్. సి.ఆర్.ఎస్)లను మత్స్యకార సంస్థలు కోరుచున్నవి.

**- ముంబాయి మురికివాడల పునరాభివృద్ధి :** ప్రత్యేక నిబంధనలలో ముంబాయిలో మురికివాడల పునరాభివృద్ధికి ఎక్కువ ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్.ఎస్.టి) అనుమతించబడింది. పూర్తి సమస్యాత్మక ప్రాంతాళు మడఅడవి ప్రాంతాలు, సముద్రజలాలు పెరుగుదల విపత్తులకు అవకాశంవున్న ప్రాంతాలలో మురికివాడల పునరావాసం కల్పించే విధాన అంతరార్థం ప్రశ్నించదగ్గది.

ఎఫ్.ఎస్.ఐ. పెరుగుదల వలన మురికి వాడల నివాసితులకు లబ్ధి అవకాశాలు తగ్గి ఎక్కువ అపార్టుమెంట్లు కట్టుటకు, బయటవారికి అమ్ముకొనుట వలన ఈ ప్రయత్నములో ప్రైవేటు బిల్డర్లకు ఎక్కువ లాభాలు పొందే అవకాశం కలిగివుంది. ఈ నిబంధన వలన ముంబాయి కోస్తాలో ఎక్కువ సాంద్రతలో నిర్మాణాలు వచ్చే అవకాశంవుంది.

**- ప్రాంతీయ ఇ.ఐ.ఎ.కు అవకాశంలేదు :** వ్యక్తిగత ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చే విషయములో ప్రాంతీయ ఎన్విరాన్‌మెంటు ఇంపేక్ట్ ఎసెస్‌మెంటు (ఇ.ఐ.ఎ.ఎస్) వినియోగానికి నోటిఫికేషన్ 2011లో ఎటువంటి అవకాశంలేదు. కేరీయింగ్ కెపాసిటీ పరిమితిని దృష్టిలో వుంచుకుని, వేర్వేరు ప్రస్తుతం వున్న మరియు రాబోవు ప్రాజెక్టుల పర్యావరణ ప్రభావాల అధ్యయనమునకు ఒక నిబంధన అవసరము.

**- సి.జడ్.ఎమ్.పి. మార్పులు తరచూ జరిగినవి :** సి.జడ్.ఎమ్.పి. మార్పులకు ప్రతీ 5 సంవత్సరములు లేదా (ఇంకా తక్కువ కాలములో) ఈనోటిఫికేషన్‌లో అవకాశము వున్నది. మాటిమాటికి మార్పులు చేయడంవలన తీరప్రాంతాలను రీక్లాసిఫై చేయడానికి అవకాశం వుండి, నియంత్రణలను బలహీన పరుస్తోంది. ప్రతి 10 సంవత్సరములకు సి.జడ్.ఎమ్.పి.ఎస్.లో మార్పుచేయాలని మత్సకార సంస్థలు కోరుతున్నవి.

**- జోనుల పునర్ వర్గీకరణావకాశం అలాగే వుంది :**

సి.ఆర్.జడ్. iii ప్రాంతాల (ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు)ను సి.ఆర్.జడ్. ii ప్రాంతాలు (నిర్మాణము తదితర అభివృద్ధుల విషయంలో తక్కువ నిభంధనలు మాత్రంతో క్రమాభివృద్ధిగల ప్రాంతాలు), సి.జడ్.ఎమ్.ఎ.లకు ప్రతిపాదనలు పంపి పునర్ వర్గీకరణపొందే అవకాశం అలాగే వుండటం ఒక సమస్య కాగలదు. 1991 నోటిఫికేషన్‌లో కోస్తాప్రాంతపు నిర్మాణాల సాంద్రత పెంచుతూ, నోటిఫికేషన్ ఉద్దేశ్యమును నిర్లక్ష్యపరుస్తూ, సి.ఆర్.జడ్. ii ను, సి.ఆర్.జడ్. iii గా పునర్ వర్గీకరిస్తూ అనేక ప్రతిపాదనలు అంగీకరించబడ్డాయి. అట్టి పునర్ వర్గీకరణలకు రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాలు, జాతీయ స్థాయి సి.జడ్.ఎమ్.ఎ. లలో మత్స్యకారుల ప్రాతినిధ్య ప్రాముఖ్యత పరిశీలించవచ్చు.

## 4 మత్స్యకారులకు లబ్ధికలిగే సి.ఆర్.జడ్. 2011 నిబంధనలు ఏవి?

2011 నోటిఫికేషన్‌లో కొన్ని నిబంధనలు మత్స్యకారులకు ఉపయోగపడతాయి. మత్స్యకారులు అట్టి నిబంధనలను బాగుగా తెలుసుకుని వుండుట ఎంతో ముఖ్యము.

- **నిర్ణయాలు తీసుకునుటలో మత్స్యకారుల ప్రాత్ర**

- **జిల్లా స్థాయిలో ప్రాతినిధ్యం :** నోటిఫికేషన్‌ను మోనటరింగ్ చేయుటకు, నిర్భంధముగా అమలు పరుటలో సహకరించుటకు, జిల్లా మెజిస్ట్రేటు వారి ఛైర్మన్ షిప్‌లో, ఏర్పాటు చేయబడిన జిల్లాస్థాయి కమిటీలలో స్థానికులకు ప్రధానముగా మత్స్యకారులకు 2011 నోటిఫికేషన్‌లో ప్రాతినిధ్యం కల్పించబడింది. మోనిటరింగ్, నిర్భంధముగా అమలు చేయు ప్రధాన బాధ్యత రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన సి.జడ్.ఎమ్.ఎ.లది.

**ప్రణాళికల తయారీలో మత్స్యకారుల భాగస్వామ్యం**

- **సి.జడ్.ఎమ్.పి. విధానములో భాగస్వామ్యం :-** ప్రణాళిక ఆమోదం పొందేముందు సి.జడ్.ఎమ్.పి. వేర్వేరు స్థాయిలలో తయారయినప్పుడు సలహా, సంప్రదింపులు ద్వారా తయారు చేయుటకు 2011 నోటిఫికేష అవసరంవుంది. సి.ఎమ్.జడ్.ఎ., సి.జడ్.ఎమ్.పి.ల భాగస్వాములనుండి ప్రణాళికపై వారి సలహాలు ఆహ్వానించి వానిని అందు చేర్చే అవకాశంవుంది. (పేరా) (5) (ii), (vi),(vii),(viii) ఎనగ్జర్-1, పేరా-(iv) ఇందువల్ల మత్స్యకారులకు సి.జడ్.ఎమ్.పి. తయారీలో మాట్లాడే అవకాశంవచ్చింది.

మత్స్యకార గ్రామాలతోపాటు, మత్స్యకారుల జీవనోపాధి, ఇతర అవసరాలకు, ఉపయోగించు, ఉమ్మడి ఆస్థులు (జట్టీలు, చేపలు ఎండబెట్టే స్థలాలు, మత్స్యకారులకు, స్థానికులకు సంబంధించిన తదితర మౌలిక సదుపాయాలు) (ఎనగ్జర్ (i), పేరా (ii) 7) లను సి.జడ్.ఎమ్.పి. లో విడిగా గుర్తించవలసివుంటుంది. అసలైన భూవినియోగ విధానమును సి.జడ్.ఎమ్.పి. ప్రతిబింబించుట వలన ఇతరులు, మత్స్యకారులను తొలగించి వారి ప్రాంతాలను స్వాధీన పరచు ప్రయత్నాలనుండి రక్షించుటకు సి.జడ్.ఎమ్.పి.ఉపయోగపడతాయి. కనుక ఇది మత్స్యకారులకు ఒక మంచి అవకాశము.

- **మత్స్యకార గ్రామాలకు ప్రణాళిక :-** ఎనగ్జర్ 1లో కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ (సి.జడ్.ఎమ్.పి) తయారు చేయుటకు ఇచ్చిన మార్గదర్శకములలో రాష్ట్ర ప్రభుత్వాలు సవివరమైన పథకమును తయారుచేయవలసివుంది. ఈ పథకాలలో మత్స్యకారుల గృహనిర్మాణపు భావి అవసరాలను అంటే గ్రామ పెరుగుదల, ఇతర విషయాలు, గ్రామానికి కావలిసిన పారిశుధ్యము, రక్షణ, విపత్తులను ఎదుర్కొనే విధానము మున్నగు అవసరాలను దృష్టిలో వుంచుకుని పథకాలు తయారుచేయాలి. గ్రామాలు ఒక పథకము ప్రకారం అభివృద్ధి కొరకు, వారి గృహవసతులు మెరుగు పరచుకునుటకు ఈ నిబంధన సక్రమముగా అమలు పరిచేలా సంబంధిత కేంద్రపాలిత ప్రభుత్వాలతో మత్స్యకారులు కలిసి పనిచేయవలసివుంది. (ఎనగ్జర్-1) పేరా (ii) 7

**మత్స్యకార కుటుంబాలు వసతి, సంబంధిత సదుపాయాలు :**

- **మత్స్యకారుల నివాసప్రాంతాలను (ఇళ్ళు) క్రమబద్ధీకరించుట :** సి.ఆర్.జడ్. నోటిఫికేషన్ 1991 ప్రకారం ఆమోదించదగిన నివాస ప్రాంతాలు ఇప్పటివరకు అనుమతి ఇవ్వని వాటికి ఈక్రింది నిబంధనలకు లోబడి క్రమబద్దీకరించాలి.

- అట్టి గృహాలు వ్యాపార కార్యక్రమములకు వాడరాదు.

- సాంప్రదాయేతర కోస్తా ప్రజలకు దీనిని అమ్ముట లేదా బదలాయింపులు చేయరాదు. (పేరా 6) (డి) మత్స్యకారులకు ఈ నియంత్రణ ఎంతో మేలు జరుపగలదు.

**- ఇళ్ళు తిరిగి కట్టుకునుట/మరమ్మత్తులు :** స్థానిక పట్టణము లేదా గ్రామీణ ప్రణాళిక నిబంధనలకు అనువుగా స్థానికుల ఇళ్ళు ప్రధానముగా మత్స్యకార ఇళ్ళను తిరిగి కట్టుకొనుటకు, మరమ్మత్తులు చేసుకునుట, సి.ఆర్.జడ్‌లో అవకాశం కల్పించబడింది. (పేరా 3), (ఇ)

**సి.ఆర్.జడ్.iiiలో 200 నుండి 500 మీటర్ల మధ్య ఇళ్ళు నిర్మించుకొనుట/ పునర్ నిర్మాణాలు :** 200 నుండి 500 మీటర్ల మధ్య ఇళ్ళ నిర్మాణము, పునర్ నిర్మాణాలను వారి సాంప్రదాయ హక్కు, వినియోగాలలో వున్నంతవరకు, 1991 నోటిఫికేషన్‌లో మాదిరిగానే అనుమతించబడింది. అటువంటి గృహనిర్మాణము, పునర్ నిర్మాణము, స్థానిక పట్టణ/గ్రామ ప్రణాళిక నిబంధనలకు సంబంధించినది. అయితే అట్టి నిర్మాణం ఎత్తు 2 అంతస్థులు (గ్రౌండ్+1) కలిపి 9 మీటర్ల ఎత్తుకు మించకుండా వుండాలి. (పేరా 8, (iii), సి.ఆర్.జడ్. iii), బి (vii) అయితే అట్టి నిర్మాణ పునర్ నిర్మాణాల ఇతర నిబంధనలు సడలించబడ్డాయి. కొత్త నిర్మాణాలకు ప్రస్తుతము వున్న ఇళ్ళకు రెట్టింపు మించకుండా వున్నట్లయిన మాత్రమే అనుమతి ఇవ్వబడుతుందనే నిబంధన 2011 నోటిఫికేషన్‌లో ఎంత మాత్రములేదు. అయితే అన్ని అంతస్తులు కలిపి ప్లాటు సైజుకు 33% మించివుండరాదు.

**- సి.ఆర్.జడ్. iii లో ఎన్.డి.జడ్. ను సడలింపు :-** కోస్తా ప్రజలు ముఖ్యంగా మత్స్యకారులు వుండే ఇళ్ల నిర్మాణము, పునర్ నిర్మాణాలను ఎన్.డి.జడ్‌లో 100 నుండి 200 మీటర్ల మధ్యలో పొందే సడలింపువుంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రపాలిత ప్రాంతము, కోస్తా ప్రజలతోను ముఖ్యంగా మత్స్యకారులతో సంప్రదింపులతో, విపత్తులునిర్వహణ, పారిశుధ్య విషయాలు చేర్చుచూ ఒక సవివరమైన పథకము తయారు చేయవలసి వుంటుంది. (పేరా (viii), iii సి.ఆర్.జడ్. iii, ఎ (ii) ఎన్.డి.జడ్. సడలింపుల ద్వారా 100-200 మీటర్ల జోన్‌లో గృహనిర్మాణాల అనుమతి, అవినీతికి అవకాశము కల్పిస్తోంది. కనుక ఎక్కువ జాగ్రత్త తీసుకొనవలసివుంది.

**- ఎన్.డి.జడ్ లో సదుపాయాలు :** చేపలు ఎండపెట్టు యార్డులు, చేపలు వేలం వేయు హాలులు, వలలు ముడుచుకొను యార్డులు, సాంప్రదాయ బోట్లు తయారీ కేంద్రాలు, ఐసుప్లాంట్లు, ఐసుదంచు యంత్రాలు, చేపలు ఎండబెట్టు సౌకర్యాలు మున్నగు స్థానిక మత్స్యకారులకు అవసరం అగు సదుపాయాలను సి.ఆర్.జడ్. iii లోని ఎన్.డి.జడ్. లో నిర్వహించుటకు 2011 నోటిఫికేషన్ అనుమతిస్తుంది. (పేరా 8, iii (సి.ఆర్.జడ్. iii), ఎ (iii), (i).

ఆసుపత్రులు, స్కూళ్ళు, పబ్లిక్ రెయిన్ షెల్టర్, ప్రజల మరుగుదొడ్లు, వంతెనలు, రహదారులు, నీటి సరఫరా, డ్రైనేజి మురుగునీరు, మరుభూములు, శ్మశానాలు మరియు ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్లు మున్నగు స్థానిక నివాసితులకు అవసరమగు నిర్మాణములను ప్రాధాన్యత పద్ధతిని కూడా సి.ఎమ్.జడ్.ఎ. అనుమతిస్తుంది. పేరా 8, iii (సి.ఆర్.జడ్. iii), ఎ (iii), (j)

**- ముంబాయిలోని కోలివాడలకు ప్రత్యేక నిబంధనలు :** గ్రేటర్ ముంబాయికి ఇచ్చిన ప్రత్యేక సడలింపులలో సి.ఆర్.జడ్.iii లో భాగంగా, కోలివాడలను (మత్స్యకార గ్రామాలను) సూచించి, ప్రకటించునట్లు తెలియపరచబడింది. ప్రాధాన్యత క్రమములో మత్స్యకార్ల ఇళ్ళకు పునర్ నిర్మాణము, మరమ్మత్తులను

అనుమతించవచ్చు. ముంబాయిలో మత్స్యకారులు వారి సాంప్రదాయ స్థలాల మీద హక్కులను కాపాడు కోవడానికి ఈ నిబంధన సహకారి కాగలదు. మత్స్యకార గ్రామాల భావి అభివృద్ధి పథకాలు తయారు చేయునపుడు, మురికివాడల అభివృద్ధి నిబంధనలు, కోలివాడల అభివృద్ధికి, ఈ నిబంధన అడ్డురాకుండా అవకాశం కల్పిస్తోంది.

**సమాచార సదుపాయము :** సమాచార సదుపాయము సి.జడ్.ఎమ్.పి., అనుమతులు, కంప్లైయిన్స్ సమాచారము, అతిక్రమణలు వానిపై తీసుకున్న చర్యలు, సి.ఆర్.జడ్.కు సంబంధించిన కోర్టు ఆర్డర్లు, మున్నగు సంబంధిత సమాచారమును 2011 నోటిఫికేషన్ ప్రకారం బహిరంగపరచాలి. సి.జడ్.ఎమ్.ఎ. వారినుండి సి.ఆర్.జడ్.నకు సంబంధించిన మొత్తం సమాచారమును వ్రాతపూర్వకముగా పొందుటకు అవకాశమువున్నది. సి.జడ్.ఎమ్.ఎ. సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఒక వెబ్‌సైటును కల్పించవలసివుంది. అందు పై సమాచారముతోబాటు సమావేశాల ఎజెండా, తీసుకున్న నిర్ణయాలు, అనుమతులు ఇచ్చిన నిర్ణయాలు మున్నగు సమాచారము పోస్టు చేయవలసివుంది. అట్టి సమాచారము రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలు వెబ్‌సైటులో పెట్టినట్లు గమనించుట ఎంతైనా అవసరము. (పేరా 4.2(vi)

**కోస్తాజలాలు, పర్యావరణాల కాలుష్యము, వాని స్థాయి దిగజారుటను నియంత్రించుట :** 12 మైళ్ళ టెరిటోరియల్ హద్దువరకు గల జలాలు, ఆటు, పోటుల ప్రభావిత జలాలు, సి.ఆర్.జడ్. iv లో చేర్చబడ్డాయి. నోటిఫికేషన్ ఈ పర్యావరణ ప్రాంతములో హానికర చర్యలను నియంత్రిస్తోంది.
ఉదాహరణకు శుద్ధిపరచని మురుగునీరు పంపుట, వ్యర్థాలు, బెలాస్టు జలాలు, ఓడలు కడగుట, ఫ్లైయాష్ లేదా ఘనవ్యర్థాలు మున్నగు చర్యలతోబాటు చేపల పెంపకపు చెరువుల కార్యక్రమాలు నిషేధింపబడినవి. సి.ఆర్.జడ్. ivలో ఆయిల్, గ్యాస్ అన్వేషణ, డ్రిల్లింగు, మైనింగు, బోటు హౌసు, ఫిష్షింగ్ కార్యక్రమాలవల్ల ఉత్పాదిత కాలుష్యాలు క్రమబద్ధీకరింపబడుచున్నవి. పేరా 8, iv (ఎ) మరియు (బి).

పరిశ్రమలు, పట్టణాలు, ఇతర మానవ ఆవాశాలనుండి పంపబడు శుద్ధిపరచని మురుగు కాలుష్యాలను ఈ నోటిఫికేషన్ తేదీ (అనగా 6 జనవరి 2011) నుండి 2 సంవత్సరాల కాలమునకు ముందుగా అరికట్టే విధంగా అన్ని రాష్ట్రాలు చర్యలు చేపట్టవలసివుంది. అంతే కాకుండా ఘనవ్యర్థాలు (నిర్మాణాల చెత్త, ఫ్లై యాష్) లను చేర్చే విధానాన్ని ఈ నోటిఫికేషన్ అమలుకు వచ్చే తేదీనుండి ఒక సంవత్సరం ముందుగా అరికట్టవలెను.

కోస్తాపర్యావరణము, కాలుష్యపూరితమై, వానిస్థాయి దిగజారుట వలన మత్స్యకారులకు తీవ్ర అవరోధంగా వున్నందున, ఈ నోటిఫికేషన్ అమలు పరిస్తే మత్స్యకారులు లాభసాటిగా వుండగలరు. మత్స్యకారులు అట్టి కాలుష్యము, వ్యర్థాలు జోన్‌లో పోయు విషయమై మోనిటరింగు చేసే పాత్ర వహిస్తూ అందరిదృష్టి దీనిపైకి మళ్ళించవలసివుంటుంది.

**5 మత్స్యకారులు అతిక్రమణల అదుపుకు ఎట్టి పాత్ర పోషించాలి?**

భారత కోస్తా తీరం వెంబడి మత్స్యకారులు వున్నారు. వారు కోస్తాలోను, కోస్తా జలాలలో జరిగే కార్యక్రమాలను తేలికగా తెలుసుకునే అవకాశంవుంది. కోస్తా పర్యావరణాన్ని మంచిగా రక్షించుకొనడానికి సి.ఆర్.జడ్.

నోటిఫికేషన్ 2011 సక్రమముగా అమలు పరచుటలో, వారు శ్రద్ధవహించవలసివుంది. 1991 నోటిఫికేషన్‌ను సక్రమంగా అమలుచేయక పోవడం వలన కోస్తాలో చట్టబద్ధతలేని అభివృద్ధి జరిగింది. దీనివల్ల మత్స్యకారుల జీవితాలు, జీవనాధారాలు కుంటుబడ్డాయి. ఇది తిరిగి జరగకుండా ఉండటానికి ప్రజలు అన్ని సమయాలలో అప్రమత్తంగావుండాలి.

ముఖ్యమైన సి.ఆర్.జడ్. 2011 నిబంధనలను ప్రజలు వారంతట వారు అవగాహన చేసుకునుట ఎంతైనా అవసరము. ఎస్.సి.జడ్.ఎమ్.ఎ.నుండి కోస్టల్ జోన్ మేనేజ్‌మెంటు ప్లాను (సి.జడ్. ఎం.పి.)ను వారు పొందేలా ఉండాలి. 2011 నోటిఫికేషన్‌లోని సి.జడ్.ఎమ్.పి.ఎస్.లు ఆమోదం పొందేలోపు సి.ఆర్.జడ్. నోటిఫికేషన్ 1991లో తయారైన సి.జడ్.ఎమ్.పి. లను ఆచరించుట దృష్టిలో వుంచుకోవాలి.

**- సి.ఆర్.జడ్. i, ii, iii లో (కోస్తా భూములలో) అతిక్రమణలు :** సి.ఆర్.జడ్‌లో జరిపే భారీపరిశ్రమలు, గృహనిర్మాణాల కార్యక్రమాలకు ప్రజలు అప్రమత్తతో వుండాలి. (అది సి.ఆర్.జడ్. iలోనా, iiలోనా, iiiలోనా అనేది దృష్టిలో వుంచుకోవాలి). సి.ఆర్.జడ్ నోటిఫికేషన్ 2011 కార్యక్రమములలో ఉల్లంఘన జరుగుచున్నట్లు అనుమానము వున్నపుడు కొన్ని చర్యలు చేపట్టవలసివుంటుంది.

- ప్రాజక్టుకు సంబంధించిన వీలైనంత సమాచారం సేకరించండి. కంపెనీ పేరు, ప్రభుత్వశాఖ/ఏజన్సీ, ప్రాజక్టు చేపట్టిన వ్యక్తులు, నెలకొల్పబడే ప్రదేశాలు (సర్వే నెంబర్లు) ?

-ప్రాజెక్టుకు సి.ఎమ్.జడ్.ఎ. అనుమతి పొందినదా పరిశీలింపుము. 2011 నోటిఫికేషన్ ప్రకారం ప్రాజక్టు అన్ని రకముల అనుమతులు రాష్ట్ర, కేంద్రపాలిత వెబ్ సైట్‌లో వుంచవలసిన అవసరం వుంది. అటువంటి అనుమతులు పెట్టి వుండకపోతే సంబంధిత సి.జడ్.ఎమ్.ఎ. సమాచారాల కొరకు సంప్రదించి, సమాచారము ఆన్‌లైన్‌లో పెట్టమని కోరండి.

- అనుమతి ఇవ్వలేకపోతే ఆప్రాజక్టు అనధికారముగావున్నట్లు, తక్షణము రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతపు సి.జడ్.ఎమ్.ఎ. వారికి, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ వారికి ఫిర్యాదులు పంపండి.

- ప్రాజక్టు అనుమతి పొందినప్పటికి, నియమనిబంధనలను ఉల్లంఘించే అవకాశంవుంది. గనుక అనుమతి పత్రాల కాపీ సంపాదించి, పరిశీలించుట ఎంతైనా అవసరము
- సి.ఆర్.జడ్. నిబంధనల నతిక్రమించి అనుమతిపొందినట్లు అనుమానము కలిగినా (సి.జడ్.ఎమ్.పి. సంబంధించి) ఆప్రాజక్టు కోస్తా పర్యావరణంపై ఎక్కువ వత్తిడి తెస్తుందన్నప్పుడు, ప్రయత్నించి, దీనికి సంబంధించిన పూర్తి సమాచారము సేకరించాలి. చేపట్టిన కార్యక్రమాల వివరాలు, ప్రాజక్టు వలనవున్న/ కలగబోవు వత్తిడి వివరాలు, ఉల్లంఘనల ఫొటోలు, గూగుల్ ఎర్త్ సహాయంతో ప్రదేశాన్ని గుర్తించుట మున్నగునవి సేకరించి ఉల్లంఘన స్వభావాన్ని స్వయంగా డిమాన్‌స్ట్రేట్ చేసేలావుండాలి.
- అన్ని ఫిర్యాదులు, సంబంధిత రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల సి.జడ్.ఎమ్.ఎ.లకు, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖకు పంపుతూ, దాని కాపీలు జనరల్ సెక్రటరీ ఎన్.ఎఫ్.ఎఫ్.కు పంపవలసివుంది. వీరి ఎడ్రస్సు దీని ఎపెండిక్సులో ఇవ్వబడింది.
- ఏదైనా సమాచారము పొందుట కష్టమైతే, సమాచార హక్కు చట్టము ఉపయోగించి సంబంధిత సి.ఎమ్.జడ్.ఎ.లు, గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, ఎమ్.ఒ.ఇ.ఎఫ్.ల నుండి పొందవచ్చు.

**సి.ఆర్.జడ్ iv ఉల్లంఘనలు (టెరిటోరియల్ వాటర్స్, ఆటు, పోటు ప్రభావిత జలప్రాంతాలు)** కోస్తా జలాలను చెత్తనింపడం, కాలుష్యపరచడంవంటి విషయాలలో కోస్తాప్రజలు అప్రమత్తంగావుండాలి. (అటువంటి కేసులపై అవకాశంవున్నంత పూర్తి సమాచారం, ముఖ్యంగా ఫొటోగ్రాఫులు, వాహనాల నెంబర్లు లేదా ఓడలు/నౌకల పేర్లు, సరియైన ప్రాంత సమాచారం మున్నగు వానితో) రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత సి.జడ్.ఎమ్.ఎ. వారికి, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్ళి సక్రమచర్యలు చేపట్టేలా చూడాలి.

**సి.ఆర్.జడ్.నోటిఫికేషన్‌లో 1991కి ఉల్లంఘనలు :** పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ 2011 జనవరి 25వ తేదీన అన్ని రాష్ట్రములు/కేంద్రపాలిత ప్రాంతాల కోస్టల్ జోన్ మేనేజ్‌మెంటు అధారిటీల (సి.జడ్.ఎమ్.ఎ)కు పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986లో సెక్షన్ 5 పై ఈక్రింది మార్గదర్శకాలు ఇచ్చింది. (మెమోనెంబరు 11-83/2005-1ఎ-iii తేదీ 25-01-2001)

(ఎ) 1991 కంజర్వేషన్ జోన్ నోటిఫికేషన్ మరియు దానిపరిధిలో అనుమతిపొందిన కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు ప్లానులలో ఏమైనా ఉల్లంఘనలు జరిగినట్లు అయినా ఈ మార్గదర్శకాలను పొందిన తేదీనుండి 4 మాసములలో గుర్తించాలి.

(బి) తరువాతి 4 మాసాలలో గుర్తించిన ఉల్లంఘనలపై పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986పై చర్యలు చేపట్టండి.

(సి) గుర్తించిన ఉల్లంఘనలు, దానిపై తెలిపిన (ఎ) (బి) లపై తీసుకున్న చర్యలు, పూర్తి వివరాలుప్రతి 15 రోజులలో వారికి సంబంధిత వెబ్‌సైట్‌కుచేర్చాలి.

గత రెండు దశాబ్దాలలో జరిగిన ఉల్లంఘనలను ఎత్తి చూపుటకు ఇదిఒక అవకాశము. రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అధారిటీలు, ఎమ్.ఒ.ఇ.ఎఫ్. వారి జవాబుదారితనాన్ని ప్రశ్నించవచ్చు.ఉల్లంఘనల సమాచారము అవకాశము వున్నంతవరకు ఎక్కువగా సేకరించుటకు ప్రయత్నించాలి. దానిని రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అధారిటీలకు, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖలకు పంపుతూ దాని కాపీని జనరల్ సెక్రటరీ ఎన్.ఎఫ్.ఎఫ్.లకు పంపండి.

**ఎపెండిక్స్**

**ముఖ్యమైన వెబ్‌సైట్లు, ఎడ్రస్సులు**

**వెబ్‌సైట్లు,**

**ప్రభుత్వ ఏజన్సీలు**

**జాతీయ స్థాయి :** పర్యావరణము మరియు అటవీ మంత్రిత్వ శాఖ

డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎంఒఇఎఫ్.ఎన్ఐసి.ఐఎన్

హెచ్‌టిటిపి://ఇఎన్‌విఎఫ్ఒఆర్.ఎన్ఐసి.ఐఎన్/ఎల్ఇజిఐఎస్/సిఆర్‌జడ్.హెచ్‌టిఎమ్

హెచ్‌టిటిపి://ఎంఒఇఎఫ్.ఎన్ఐసి.ఐఎన్/ఎంఒడియుఎల్ఇఎస్/ఒటిహెచ్ఇఆర్ఎస్/

?=పిఆర్ఇఎస్ఎస్-ఆర్ఇఎల్ఇఎఎస్ఇఎస్

హెచ్‌టిటిపి://ఎంఒఇఎఫ్.ఎన్ఐసి.ఐఎన్/ఎంఒడియుఎల్ఇఎస్/

పియుబిఎల్ఐసి-ఐఎన్ఎఫ్ఒఆర్ఎమ్ఎటిఐఒఎన్/ఒఆర్‌డిఇఆర్ఎస్-జియుఐడిఇఎల్ఐఎన్ఇఎస్

**రాష్ట్ర స్థాయి :**

గుజరాత్ : హెచ్‌టిటిపి://జియుజెఇయంవిఎఫ్ఒఆర్.జిఎస్‌డబ్ల్యుఎఎన్.జిఒవి.ఐఎన్/

ఇ-సిఐటిఐజడ్ఇఎన్-సిఎల్ఇఎఆర్ఎఎన్‌సిఇఎస్.హెచ్.టి.ఎమ్

డామన్ & డయ్యూ : డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.డిఎఎమ్ఎఎన్.ఎన్ఐసి.ఐఎన్

మహారాష్ట్ర : హెచ్‌టిటిపి://ఎమ్‌సిజడ్ఎమ్ఎ.ఎమ్ఎహెచ్ఎఆర్ఎఎస్‌హెఛ్‌టిఆర్ఎ.జిఒవి.ఐఎన్

హెచ్‌టిటిపి://ఇఎన్‌విఐఎస్.ఎమ్ఎహెచ్ఎఆర్ఎఎస్‌హెఛ్‌టిఆర్ఎ.జిఒవి.ఐఎన్

హెచ్‌టిటిపి://ఇఎన్‌విఐఎస్.ఎమ్ఎహెచ్ఎఆర్ఎఎస్‌హెఛ్‌టిఆర్ఎ.జిఒవి.ఐఎన్/ఇఎన్‌విఐఎస్ -

డిఎటిఎ/? క్యూ=ఎమ్‌సిజడ్ఎమ్ఎ - ఎస్

కర్ణాటక : హెచ్‌టిటిపి://పిఎఆర్ఐఎస్ఎఆర్ఎ.కెఎఆర్.ఎన్ఐసి.ఇన్

కేరళ : హెచ్‌టిటిపి://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కెఇఆర్ఇఎన్‌విఐఎస్.ఎన్ఐసి.ఇన్/కెసిజడ్ఎమ్ఎ

తమిళనాడు : హెచ్‌టిటిపి://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిఎన్ఇఎన్‌విఐఎస్.ఎన్ఐసి.ఇన్/

సిఆర్‌జడ్-ఎన్ఒటిఐ-సిఒఎఎస్‌టిఎఎల్.హెచ్‌టిఎమ్

పాండిచ్చేరి : హెచ్‌టిటిపి://డిఎస్‌టిఇ.పియుడియుసిహెచ్ఇఆర్ఆర్‌వై.జిఒవి.ఐఎన్/

పిసిజడ్ఎమ్ఎహెచ్ఒఎమ్ఇ.హెచ్‌టిఎమ్

వెస్ట్ బెంగాల్ : హెచ్‌టిటిపి://డబ్ల్యుబిఎస్‌సిజడ్ఎమ్ఎ.జిఒవి.ఐఎన్

హెచ్‌టిటిపి://ఇఎన్‌విఐఎస్‌డబ్ల్యుబి.జిఒవి.ఐఎన్

# <u>ఎడ్రస్‌లు</u>

| | |
|---|---|
| పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ ప్రధాన కార్యాలయము, ప్రాంతీయ కార్యాలయాలు | <u>దక్షిణజోన్, బెంగుళూరు</u><br>శ్రీకె.ఎస్.రెడ్డి<br>ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు (సెంట్రల్)<br>కేంద్రీయ సదన్, ఫోర్త్ ఫ్లోర్<br>ఇ & ఎఫ్ వింగ్, ii బ్లాకు కోరమంగళ, బెంగుళూరు-560034<br>టి. నెం.-080-25537184<br>ఫాక్స్ నెం.-080-25537184<br><u>తూర్పుజోన్, భుబనేశ్వర్</u><br>శ్రీ జె.కె.తివారీ<br>ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు (సెంట్రల్)<br>ఎ/3, చందర్ షేకర్‌పూర్, భుబనేశ్వర్-751023<br>ఫోన్ నెం.0674-2301213<br>ఫాక్స్ నెం.06742302432<br><u>పడమరజోన్ భోపాల్</u><br>శ్రీ ఎ.కె.రాణా<br>ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు (సెంట్రల్)<br>కేంద్రీయ పర్యావరణ భవన్, లింక్‌రోడ్ నెం.3, భోపాల్-462016<br>ఫోన్ నెం.0755-2465494 |
| జాతీయ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ | ఛైర్‌మెన్, జాతీయ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ<br>మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ & ఫారెస్ట్సు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, పర్యావరణభవన్, సిజిఒ కాంప్లెక్స్, లోడిరోడ్, న్యూఢిల్లీ-110003 |
| రాష్ట్ర కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీస్ గుజరాత్ | ది ఛైర్‌మెన్, గుజరాత్ స్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ & ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫారెస్ట్సు & ఎన్విరాన్‌మెంటల్ డిపార్ట్‌మెంటు, బ్లాకు నెం.14, 8వ ఫ్లోర్, సచివాలయ, గాంధీనగర్ -382010, గుజరాత్.<br>మెంబర్ సెక్రటరీ, గుజరాత్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ & డైరెక్టర్ ఫారెస్ట్సు & ఎన్విరాన్‌మెంటల్ డిపార్ట్‌మెంటు, బ్లాకు నెం.14, 8వ ఫ్లోర్, సచివాలయ, గాంధీనగర్ -382010, గుజరాత్. |
| డామన్ & డయ్యూ | ఛైర్మన్ డామన్ & డయ్యూ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ & ఎడ్మినిస్ట్రేటర్, డామన్ & డయ్యూ, డామన్-396210<br>ది డిప్యూటీ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, ఆఫీస్ ఆఫ్ ద డిప్యూటీ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, ఎడ్మినిస్ట్రేటర్, డామన్ & డయ్యూ, డామన్-396210 |

| | |
|---|---|
| మహారాష్ట్ర | ది ఛైర్మన్, మహారాష్ట్ర కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ, ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంటు, 15 ఫోర్, న్యూ ఎడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఆపోజిట్ మంత్రాలయ, మాడమ్ కామారోడ్డు, ముంబాయి-400020<br>మెంబర్ సెక్రటరీ, మహారాష్ట్ర కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ, ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంటు, 15 ఫోర్, న్యూ ఎడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఆపోజిట్ మంత్రాలయ, మాడమ్ కామారోడ్డు, ముంబాయి-400020 |
| గోవా | ఛైర్మన్, గోవాస్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ & ఛీఫ్ సెక్రటరీ, పంజిమ్, గోవా<br>ద మెంబర్ సెక్రటరీ, గోవాస్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ, గవర్నమెంటు ఆఫ్ గోవా, డిపార్ట్‌మెంటు ఆఫ్ సైన్స్ టెక్నాలజీ & ఎన్విరాన్‌మెంటు, ఆపోజిట్ సాలిగోవు సెమినరీ, సాలిగోవు, గోవా-403511 |
| కర్ణాటక | ది ఛైర్మన్, కర్ణాటకస్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ & ప్రిన్సిపల్ సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారెస్టు, ఎకోలజీ & ఎన్విరాన్‌మెంట్, గవర్నమెంట్ ఆఫ్ కర్నాటక, మల్టీ స్టోరైడ్ బిల్డింగ్, కె.జె.రోడ్డు, బెంగుళూరు-560001 |
| | మెంబర్ సెక్రటరీ, కర్ణాటకస్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ & డైరెక్టర్, ఎన్విరాన్‌మెంట్ టెక్నికల్ సెల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారెస్టు, ఎకోలజీ & ఎన్విరాన్‌మెంట్, గవర్నమెంట్ ఆఫ్ కర్నాటక, మల్టీ స్టోరైడ్ బిల్డింగ్, కె.జె.రోడ్డు, బెంగుళూరు-560001 |
| కేరళ | ది ఛైర్మన్, కేరళ స్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ, శాస్త్ర భవన్ పట్టం, తిరువనంతపురం-4<br>మెంబర్ సెక్రటరీ, కేరళ స్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ & ద డైరెక్టర్, సైన్స్, టెక్నాలజీ & ఎన్విరాన్‌మెంట్ కౌన్సిల్, శాస్త్ర భవన్ పట్టం, తిరువనంతపురం-4 |
| లక్షద్వీప్ | ది ఛైర్మన్, లక్షద్వీప్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ, & ఎడ్మినిస్ట్రేటర్, ఎడ్మినిస్ట్రేషన్ ఆఫ్ యుటి ఆఫ్ లక్షద్వీప్, కవారట్టి-682555.<br>మెంబర్ సెక్రటరీ, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు & లక్షద్వీప్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ ఎడ్మినిస్ట్రేటర్, ఎడ్మినిస్ట్రేషన్ ఆఫ్ యుటి ఆఫ్ లక్షద్వీప్, కవారట్టి-682555. |
| తమిళనాడు | ది ఛైర్మన్, తమిళనాడు స్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ, & ప్రిన్సిపల్ సెక్రటరీ, డిపార్టుమెంటు ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ & ఫారెస్టు, ఫస్టు ఫ్లోర్, పనాగల్ బిల్డింగ్, సైదాపేట్, చెన్నై-600015 తమిళనాడు.<br>మెంబర్ సెక్రటరీ, తమిళనాడు స్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ, & డైరెక్టర్ డిపార్టుమెంటు ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, గవర్నమెంట్ ఆఫ్ తమిళనాడు గ్రౌండ్ ఫ్లోర్, పనాగల్ బిల్డింగ్, సైదాపేట్, చెన్నై-600015 తమిళనాడు. |
| పుదుచ్చేరి | ఛైర్మన్, పుదుచ్చేరి కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ, & ప్రిన్సిపల్ సెక్రటరీ, డిపార్టుమెంటు ఆఫ్ సైన్స్, టెక్నాలజీ & ఎన్విరాన్‌మెంట్ & హౌసింగ్ బోర్డు,, పుదుచ్చేరి-605001<br>మెంబర్ సెక్రటరీ, పుదుచ్చేరి కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ, & డైరెక్టర్ డిపార్టుమెంటు ఆఫ్ సైన్స్, టెక్నాలజీ & ఎన్విరాన్‌మెంట్ & హౌసింగ్ బోర్డు,, పుదుచ్చేరి-605001 |
| అండమాన్ & నికోబార్ ఐల్యాండ్స్ | ఛైర్మన్, అండమాన్ & నికోబార్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ, & ప్రిన్సిపల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు, అండమాన్ & నికోబార్ ఐల్యాండ్స్ ఎడ్మినిస్ట్రేషన్, ఛాతమ్, పోర్టుబ్లేయర్-744102<br>ది కన్సర్వేషన్ ఆఫ్ ఫారెస్టు, & మెంబర్ సెక్రటరీ, అండమాన్ & నికోబార్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అథారిటీ, అండమాన్ & నికోబార్ ఐల్యాండ్స్ ఎడ్మినిస్ట్రేషన్, ఛాతమ్, పోర్టుబ్లేయర్-744102 |

| | |
|---|---|
| ఆంధ్రప్రదేశ్ | ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అధారిటీ, & ఎడిషినల్ ఛీఫ్ సెక్రటరీ, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు, సైన్స్ & టెక్నాలజీ డిపార్టుమెంటు, సెక్రటేరియట్, హైదరాబాదు-500022<br>మెంబర్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అధారిటీ, & ఎడిషినల్ ఛీఫ్ సెక్రటరీ, వర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు, సైన్స్ & టెక్నాలజీ డిపార్టుమెంటు, సెక్రటేరియట్, హైదరాబాదు-500022 |
| ఒరిస్సా | ఛైర్మన్, ఒరిస్సా స్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అధారిటీ, & ప్రిన్సిపల్ సెక్రటరీ, సైన్స్, టెక్నాలజీ & ఎన్విరాన్‌మెంట్ & ఫారెస్టు వింగ్, ఒరిస్సా సెక్రటేరియట్, భువనేశ్వర్-751001<br>ది మెంబర్ సెక్రటరీ, ఒరిస్సా స్టేట్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంటు అధారిటీ, & డైరెక్టర్ సైన్స్, టెక్నాలజీ & ఎన్విరాన్‌మెంట్ & ఫారెస్టు వింగ్, ఒరిస్సా సెక్రటేరియట్, భువనేశ్వర్-751001 |
| వెస్ట్‌బెంగాల్ | ఛైర్మన్, ద సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్‌బెంగాల్, రైటర్స్ బిల్డింగ్, జి బ్లాక్, సెకండు ఫ్లోర్, కలకత్తా .<br>ది మెంబర్ సెక్రటరీ, వెస్ట్‌బెంగాల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు & మెంబర్ సెక్రటరీ, వెస్ట్‌బెంగాల్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంటు అధారిటీ, వెస్ట్‌బెంగాల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పరిబేష్ భవన్, 10ఎ, బ్లాక్-ఎల్.ఎ, సెక్టార్ iii, సాల్ట్‌లేక్ సిటీ, కలకత్తా-700098 |

**నేషనల్ ఫిష్ వర్కర్స్ ఫోరమ్ (ఎన్ఎఫ్ఎఫ్)లో సంప్రదించవలసిన ఎడ్రస్ :**

మిస్టర్. ప్రదీప్ ఛటర్జీ

20/4 సిల్ లేన్,

కలకత్తా

వెస్ట్‌బెంగాల్

ఇండియా

ఇ మెయిల్ : పిఆర్ఎడిఐపిడిఐఎస్‌హెచ్ఎ@జిమెయిల్.కామ్

డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సిఒఎఎస్‌టిఎఎల్‌సిఎఎమ్‌పిఎఐజిఎన్.పిఎజిఇ.టిఎల్


ANDHRA PRADESH
Adilabad
Nizamabad
Karimnagar
Medak
Warangal
Rangareddi
A
Nalgonda
Khammam
Srikakulam
Vizianagaram
Visakhapatnam
East Godavari
West Godavari
Krishna
Guntur
Mahbubnagar
A
Hyderabad
Kurnool
Prakasam
Anantapur
Cuddapah
Nellore
Chittoor